

**విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలి**


RNI NO:Title-Code:-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

అనుక్షణం ప్రజల పక్షం... తెలుగు దిన పత్రిక








హైదరాబాద్, సంపుటి :1 సంచిక : 266 శుక్రవారం 18-10-2024 పేజీలు : 4 వెల : 3-00

Published From Wargangal : Cerculated in Hyderbad, Rangareddy,Nalgonda,Khammam,Wangal,MahaboobNagar,Medak and All District


## అట్టహాసంగా నాయబ్ సింగ్ సైనీ ప్రమాణం

**హాజరైన ప్రధాని మోదీ, అమిత్ షా, చంద్రబాబు**




చండీగఢ్,**జర్నలిస్ట్** వార్త,

హరియాణా ముఖ్యమంత్రిగా నాయబ్ సింగ్ సైనీ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. 90 అసెంబ్లీ స్థానాలకుగానూ 48 చోట్ల బీజేపీ గెలు పొందింది. గవర్నర్ బండారు దత్తాత్రేయ.. నాయబ్ సింగ్‌తో ప్రమాణం చేయించారు.

ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ,

ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తదితరులు హాజరయ్యారు. సీఎంతోపాటు అనిల్
విజ్, క్రిషన్ లాల్ పన్వార్, రావ్




## మూసీ సుందరీకరణ కాదు..

మిగతా 2లో

# మూసీ నది పునరుజ్జీవం




- మూసీ మురికి నుంచి పేదలను కాపాడుతాం
- మూడు నెలలు కెటిఆర్, హరీస్, ఈటెల అక్కడ ఉంటారా
- వారికి సకల సౌకర్యాలు కలిగంచి ఉంచుతాం
- పేదలను తరిమి కొట్టేంత దుర్మార్గం చేయలేదు
- మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ బాధితులను హింసించింది మరిచారా
- మీడియా సమావేశంలో వివరణ ఇచ్చిన సిఎం రేవంత్

హైదరాబాద్,**జర్నలిస్ట్** వార్త,
తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవనమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. దీనిని వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న పార్టీలపై ఆయన ఆగ్రమం వ్యక్తం చేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మూసీనది అభివృద్ధి ప్రాజెక్టు వివరాలు వెల్లడించారు. 'మూసీ దుర్గంధంలో మగ్గిపోతున్న వారికి మెరుగైన జీవితం ఇవ్వాలని

బిఆర్ఎస్ తెలంగాణ

## అస్తిత్వ పార్టీ

- ◆ తెలంగాణ కోసం కొట్లాడేది కేవలం మన పార్టీయే
- ◆ఇది కెసిఆర్, కెటిఆర్‌దో కాదు...తెలంగాణ ప్రజలది
- ◆కాంగ్రెస్ పాలనలో దోపిడీ పెరిగింది
- ◆బిజెపి మత రాజకీయాలు చేస్తోంది
- ◆బిఆర్ఎస్‌వి సమావేశంలో కెటిఆర్ విమర్శలు



హైదరాబాద్, **జర్నలిస్ట్** వార్త,
రేవంత్ రెడ్డి ఉడుత ఊపులకు భయపడే ప్రసక్తే లేదు.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం బంద్ అయితే.. సమాజం తరపున కొట్లాడడం బంద్ అయితే.. పేద ప్రజల తరపున మాట్లాడడం బంద్ అయితే

మిగతా 2లో



బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాపై

## అరెస్ట్ వారెంట్

ఢాకా: **జర్నలిస్ట్** వార్త,
బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా పై అరెస్టు వారెంట్ జారీ అయింది. నవంబర్ 18న కోర్టుకు హాజరుకావాలని ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఆదేశించింది.వచ్చే నెల 18లోగా ఆమెను అరెస్టు చేసి తమ ఎదుట హాజరు పరచాలని ఐసీటీ చీఫ్ ప్రాసిక్యూటర్ మహమ్మద్ తజుల్ ఇస్లాం ఆదేశించారు. రిజర్వేషన్లపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో.. ప్రధానిగా ఉన్న షేక్‌హసీనా పదవి నుంచి వైదొలిగారు

ప్రస్తుతం ఆమె భారత్‌లో తలదాచుకుంటున్నారు.జులై 15 నుంచి ఆగస్టు 5 వరకు జరిగిన మారణహోమం, ఇతర నేరాల ఆరోపణలపై హసీనాకు వ్యతిరేకంగా ఐసీటీకి అధిక సంఖ్యలో ఫిర్యాదులు అందగా, వాటిపై ట్రైబ్యునల్ ఇటీవల విచారణ ప్రారంభించింది. మరోవైపు ఆమె దౌత్య పాస్‌పోర్టు కూడా రద్దయింది.

మిగతా 2లో

జివో నెంబర్ 29ని

# రద్దు చేయాలి

- మళ్లీ ప్రిలిమ్స్ నుంచి పరీక్షల పక్రియ
- పాత జివో ప్రకారమే ఎగ్జామ్ జరపాలని అభ్యర్థన
- పిసిసి చీఫ్, కెటిఆర్‌లతో విడివిడిగా అభ్యర్థుల భేటీ



హైదరాబాద్, **జర్నలిస్ట్** వార్త,
: తెలంగాణలో గ్రూప్ - 1 మెయిన్స్ పరీక్షల వివాదం ముదురుతోంది. మెయిన్స్ వాయిదా వేయాలంటూ అభ్యర్థుల ఆందోళనతో నగరంలో వాతావరణం హీటెక్కింది. అటు, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల కీలక నేతలతో అభ్యర్థులతో భేటీ కావడంతో ఏం జరుగుతుందోననే ఉత్కంఠ నెలకొంది. గ్రూప-1 అభ్యర్థులు అటు కాంగ్రెస్, ఇటు బిఆర్ఎస్ నేతలను కలవడం చర్చనీయాంశంగా మారింది. గాంధీ భవన్ లో గ్రూప్-1 అభ్యర్థులతో పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ భేటీ అయ్యారు. గ్రూప్స్ 1 అభ్యర్థుల డిమాండ్లను తెలుసుకున్నారు. జీవో

- మిగతా 2లో పేజిలో

## దేశం గర్వించదగ్గ గిరిజన వీరుడు

**కుమ్రం భీం 84వ వర్ధంతికి కెటిఆర్ నివాళి**



2లో

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి

**మంగళగిరి పోలీస్‌స్టేషన్‌లో విచారణకు సజ్జల**

**పోలీసుల తీరుపై పొన్నవోలు ఆగ్రహం**



# మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవం

(మొదటి పేజి (తరువాయి)

ఈ ప్రాజెక్టు తలపెట్టామని అన్నారు. నగరం మధ్య గుండా నది వెళ్తున్న రాజధాని మరొకటి ఈ దేశంలో లేదు. దాదాపు 300 కి .మీ ప్రవహించే మూసీకి ఎంతో చరిత్ర, విశిష్టత ఉంది. మేం చేపడుతున్నది మూసీ సుందరీ కరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవం. కొందరు మెదడులో మూసీలో ఉన్న మురికికంటే ఎక్కువ విషం నింపుకొన్నారు. మెదడులో విషం నింపుకొని మూసీ ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు మూసీ పరివాహక ప్రజలకు మంచి జీవితం ఇవ్వాలనేది ఈ ప్రభుత్వ ఆలోచన. మల్లన్న సాగర్, వేమలఘాట్‌లో ఏం జరిగిందో గుర్తు తెచ్చుకోవాలి. రాత్రికి రాత్రే పోలీసులతో కొట్టించి, గుర్రాలతో తొక్కించి మేం ఖాళీ చేయించటం లేదు. రంగనాయక్‌సాగర్, కొండపోచమ్మ.. ఇలా ఎక్కడికైనా నేను వస్తా. నేడు మూసీ నది కాలుష్యానికి ప్రతీకగా మారింది. 1600కు పైగా నివాసాలు పూర్తిగా మూసీ నది గర్భంలో ఉన్నాయి. మల్లన్నసాగర్‌లో మునిగిపోయిన 14 గ్రామాల్లో ఎలా వ్యవహరించారో తెలుసా? మేం ఉన్నపళంగా, నిర్దయగా ఎవరినీ ఖాళీ చేయించలేదు. నిర్వాసితులకు రెండుపడక గదుల ఇళ్లు కేటాయించి, రూ.25వేలు ఇచ్చాం. చెరువుల్లో అక్రమంగా నిర్మించుకున్న భవనాలనే హైడ్రా కూల్చింది. మూసీ పరివా హకంలో ఎవరి ఇళ్లను హైడ్రా కూల్చలేదు. చినుకు పడితే చాలు హైదరాబాద్‌లో గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్




అవుతోంది. రోడ్లపై పడిన వర్షపు నీరు చెరువుల్లోకి, నదుల్లోకి చేరాలా.. అలాగే రోడ్లపై ఉండాలా?' అని సీఎం ప్రశ్నించారు. అసలు ప్రాజెక్టుకు ఎందుకు చేపట్టారో వివరించారు. ఇదే సమయంలో బీఆర్‌ఎస్ నేతలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. మూసీ సుందరీకరణ అంశంపై వివాదం మరింత చెలరేగుతుం డటంతో సీఎం రేవంత్ రెడ్డి గురువారం మీడియా ముందుకు వచ్చారు. మూసీ వివాదంపై స్పష్టత ఇచ్చారు. తెలంగాణ భవిష్యత్‌ను నిర్దేశిరచే ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టిందన్నారు. 33 బృందాలు మూసీ పరివాహకంపై అధ్యయనం చేశాయని సీఎం తెలిపారు. మూసీ పరివాహకంలో నివసిస్తున్న వారు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని.. అలాంటి వారికి మెరుగైన జీవితం అందించాలని భావిస్తున్నామన్నారు. విద్యావంతుల నుంచి నిరక్ష్యరాస్యుల వరకు అందరికీ హైదరాబాద్ ఉపాధి కల్పించాలన్నారు. గత ప్రధానులు పంచవర్ష ప్రణాళికలతో దేశాన్ని అభివృద్ధి చేశారని.. గత ప్రధానులు సంస్కరణలు తెచ్చిన ప్రతిసారీ కొన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వచ్చిందని సీఎం గుర్తు చేశారు. 10 నెలలుగా అధికారులు నిద్రాహారాలు మాని మూసీపై పనిచేస్తున్నారని సీఎం తెలిపారు. మూసీ నదిలో పేదలు ఎదుర్కొంటున్న కష్టాలను అధికారులు గుర్తించారన్నారు. విప్లవాత్మక నిర్ణయాలను వ్యతిరేకించే వాళ్లు ఎప్పుడూ ఉంటారని అన్నారు. విషవలయంలో పేదలు ఉండాలనేది కొందరి ఆలోచన అంటూ విపక్షాలపై పరోక్షంగా సీఎం రేవంత్ విమర్శలు గుప్పిం చారు. భూగరిష్ట పరిమితి చట్టాన్ని వ్యతిరే ఒకించిన వర్గం కూడా దేశంలో ఉండేదన్నారు. పేదలు ఎప్పుడూ పేదలుగానే ఉండాలని దొరలు, భూస్వాములు భావిసా _రన్నారు. కొందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు రాష్ట్రాన్ని దోచుకున్నారని సీఎం ఆరోపించారు. తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదని.. మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమం అని చెప్పారు.

# దేశం గర్వించదగ్గ గిరిజన వీరుడు

హైదరాబాద్,అక్టోబర్17: దేశం గర్వించదగ్గ గిరిజన తిరుగుబాటు వీరుడు, గోండు బెబ్బులి కుమ్రం భీం 84వ వర్ధంతి సందర్భంగా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆదివాసీ యోధుడు, అరణ్య సూర్యుడు, పోరాటాల పోతుగడ్డ మీద పుట్టిన అడవి తల్లి ముద్దుబిడ్డ అని చెప్పారు. ఉద్యమ బాటలో, ఉజ్వల ప్రగతి దారిలో జల్.. జంగల్.. జమీన్ నినాదమే స్ఫూ _ర్తిగా కొమురం భీం ఆశయాల అడుగు జాడల్లో పయనించామని తెలిపారు. కొండల్లో కోనల్లో వున్న ప్రతి గూడేనికి, తండాకు స్వచ్ఛమైన మంచినీళ్ల సరఫరాతో విష జ్వరాల చావుల నుంచి విముక్తి కల్పించామని వెల్లడించారు. 4 లక్షల ఎకరాలకుపైగా పోడు భూములపై హక్కులు కల్పిస్తూ.. అడవి బిడ్డలకు పట్టాభిషేకం చేశామని గుర్తుచేశారు. మావనాటే మావరాజ్.. 'మా గూడెంలో మా తండాలో మా రాజ్యం' ఆకాంక్ష స్వరాష్ట్రంలో నెరవేరిం దని చెప్పారు. 2,471 గిరిజన పంచా యతీల్లో స్వయం పాలనా జెండా ఎగిరిం దని అన్నారు. అవకాశాల్లో జనాభా దామా షా ప్రకారం సముచిత వాటా దక్కేలా గిరిజన రిజర్వేషన్లను 10 శాతానికి పెం చుతూ చరిత్రాత్మక నిర్ణయం తీసుకు న్నామని వెల్లడించారు. 188 గురుకుల పాఠశాలలు, 125 గురుకుల ఇంటర్ కాలేజీలు, 22 గురుకుల డిగ్రీ కళాశాలలతో అడవి బిడ్డల విద్యా వికాసానికి నిబద్ధతతో కృషి చేశామని పేర్కొన్నారు.

అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ తో విదేశీ చదువుల కలలు సాకారం, గిరిజన యువతను పారిశ్రామి కవేత్తలుగా తీర్చిదిద్దిన సీఎం ఎస్టీఈఐ స్కీం, ఆ మహనీయుని పేరుతో కుమ్రం భీం ఆసిఫా బాద్ జిల్లాను ఏర్పాటు చేశామన్నారు. హైద రాబాద్ నడిబొడ్డున నిర్మించిన కుమరం భీం ఆదివాసీ భవన్, సేవాలాల్ బంజారా భవన్లు గిరిజన అస్తిత్వానికి ప్రతీకలుగా నిలిచాయని తెలిపారు. గిరిజన సంస్కృతికి గొప్ప గౌరవమైన సమ్మక్క సారక్క జాతర, నాగోబా, జంగుబాయి, చెంచుల బౌలా పూర్, ఎరుకల నాంచారమ్మ, గాంధారి మైసమ్మ, కొలాం పండుగలకు భారీగా నిధులు విడుదల చేశామని, అధికారికంగా నిర్వహిం చామని వెల్లడించారు. అస్తిత్వ ఉద్యమాలకు, ఆత్మగౌరవ పోరాటాలకు నిత్య ప్రేరణ అందించే రణధీరుడు కుమ్రం భీంకు ఎక్స్ వేదికగా జోహార్లు అర్పించారు.ఖ

# జివో నెంబర్ 29ని రద్దు చేయాలి

(మొదటి పేజి (తరువాయి)

29 రద్దు చేసి పరీక్షలు నిర్వహించాలని అభ్యర్థులు కోరారు. పాత జీవో 55 ప్రకారం పరీక్షల నిర్వహణ జరగాలన్నారు. పాత నోటిఫికేషన్ లో ఇచ్చిన 503 పోస్టలలో కొత్త అభ్యర్థులకు అవకాశం ఇవ్వవద్దన్నారు. పెంచిన 60 పోస్ట్ ల్లో మాత్రమే కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి అవకాశం ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వం కొత్తగా 503 పోస్ట్ ల్లో60 పోస్టులు పెంచి నోటిఫికేషన్ ఇచ్చింది). జీవో 29 , రిజర్వేషన్ల అంశాల్లో కోర్టు కేసులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని పరిష్కరించి పరీక్షలు పెట్టాలనిమహేష్ ను కోరారు. పాత నోటిఫికేషన్ ప్రకారమే రిజర్వేషన్లు, ఓపెన్ క్యాటగిరి ప్రకారం పరీక్షలు ఉండాలని అన్నారు. గ్రూప్స్ 1 అభ్యర్థుల అభ్యర్థన మేరకు ప్రభుత్వానికి సమాచారం అందిస్తామని మహేష్ గౌడ్ తెలిపారు. సాయంత్రం వరకు దీనిపై తగిన సమాచారం ఇస్తామని క్లారిటీ ఇచ్చారు. మరోవైపు కేటీఆర్ పై పీసీసీ చీఫ్ ఫైర్ అయ్యారు. మీరు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేస్తారా..? అంటూ కేటీఆర్ కు పీసీసీ చీఫ్ సవాల్ విసిరారు. నిరుద్యోగుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని కేటీఆర్ ను విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన 10 నెలల్లో నే.. డీఎస్సీ.. వైద్యారోగ్యశాఖ లో ఉద్యోగాలు. గ్రూప్స్.. పోలీసు ఉద్యోగాలు ఇచ్చామన్నారు. మీరు ఏడున్నర లక్షల కోట్ల అప్పు చేసి మిగులు రాష్టాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చేశారని మండిపడ్డారు. ఇకపోతే తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో గ్రూప్ -1 అభ్యర్థులు సమావేశమయ్యారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేసేలా సర్కార్‌పై ఒత్తిడి తేవాలని కేటీఆర్‌కు అభ్యర్థులు విన్నవించారు. ఈ సందర్భంగా అభ్యర్థుల సమస్యలను కేటీఆర్ విన్నారు. అయితే గ్రూప్-1 మెయిన్స్‌ను రీ షెడ్యూల్ చేయాలని గత కొద్ది రోజుల నుంచి అభ్యర్థులు డిమాండ్ చేస్తోన్న సంగతి తెలిసిందే. కానీ కాంగ్రెస్ సర్కార్ పట్టించుకోవడం లేదు. ఈ నెల 21 నుంచి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమైంది. ఇదిలా ఉంటే ఈనెల 21 నుంచి జరిగే గ్రూప్-1 మెయిన్ పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ గత రాత్రి వందలాది మంది అభ్యర్థులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేసిన సంగతి తెలిసిందే. మాట్లాడుతూ జీవో 29, జీవో 55పై ఎటూ తేల్చకుండా, తప్పుడు ప్రశ్నల అంశాన్ని పరిష్కరించకుండా ఆగమేఘాల మీద గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు గ్రూప్-1 పరీక్ష ప్రిలిమ్స్‌లో అన్ని ప్రశ్నలూ తప్పులతడకలేని, 150 ప్రశ్నలకు 20 ప్రశ్నలు తప్పుగా వచ్చాయని గుర్తుచేశారు. ఈ కేసులన్నీ పరిష్కరించిన తర్వాతే మెయిన్స్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# అట్టహాసంగా నాయబ్ సింగ్ సైనీ ప్రమాణం

(మొదటి పేజి (తరువాయి)

నర్బీర్ సింగ్, మహిపాల్ ధండా, విపుల్ గోయెల్, అరవింద్ కుమార్ శర్మ, శ్యామ్ సింగ్ రాణా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇక్కడ సీఎం సహా 14 మంది మంత్రులు ఉండే అవకాశం ఉంది. సైనీ ప్రమాణ స్వీకార కార్యక్ర మం ముగియడంతో పంచ్‌కులాలో ప్రధాని మోదీ అధ్యక్షతన ఎన్డీయే విస్తృత సమావేశం జరిగింది. దీనికి పవన్ కల్యాణ్ హాజరు కానున్నారు. జమిలి ఎన్నికలు, జనగణన, ఉమ్మడి పౌర స్మృతి తదితర కీలక అంశాలపై ఈ భేటీలో చర్చించే అవకాశాలున్నాయి. బీజేపీకి, ఎన్డీయే పార్టీలకూ మధ్య సమన్వయానికి ఒక కమిటీ ఏర్పాటు చేయవచ్చని, ఇదే సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబుకు కీలక బాధ్యతలు అప్పగించవచ్చని చర్చ జరుగుతోంది. రాష్ట్రంలోని 90 అసెంబ్లీ



నియోజకవర్గాల్లో బీజేపీ 48, కాంగ్రెస్ 37 సీట్లలో గెలుపొందాయి. దేశవ్యాప్తంగా దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్స్ హరియాణాలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని అంచనా వేసింది. 90 స్థానాల్లో 67.9 శాతం పోలింగ్ నమోదైంది. గెలుపొందిన సీనియర్ నేతల్లో నయాబ్ సింగ్ సైనీతో పాటు, కాంగ్రెస్ నేత భూపిందర్ సింగ్ హుడా, ఃఏఖ నేత అనిల్ విజ్ (అంబలా కాంట్), శ్రుతి చౌదరి (తోషమ్), ఎెఔఒఆ అర్జున్ చౌతాలా తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ తెలంగాణ అస్తిత్వ పార్టీ

(మొదటి పేజి (తరువాయి)

తెలంగాణ మూగబోతది అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎందుకంటే బీజేపోడు మాట్లాడడు. తెలంగాణన నాశనం చేసిన బీజేపోడు మెసలడు. బడే భాయ్ చోటే భాయ్ ఒక్కటే. పైననేమో జూమ్లా పీఎం.. ఇక్కడ్నేమో హౌలా సీఎం.. ఈయనకు ఏం తెల్వది.. ఆగమాగం అవుతున్నాడని కేటీఆర్ మండి పడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్వీ సమావేశంలో కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు దోచుకోవడంలో బిజీగా ఉన్నారు. ఇటీవలే ఓ బిల్డర్ తనకు వద్దకు వచ్చి.. హైదరాబాద్‌లో కరెంట్ కనెక్షన్ కోసం 25 లక్షలు సమర్పించుకున్నట్లు చెప్పాడు. కాంగ్రెస్ నేతలు అందినకాడికి దోచుకుం టున్నారని కేటీఆర్ మండిపడ్డారు. గత పది నెలల్లో అత్యంత కష్టకాలాన్ని ఎదుర్కొన్నాం. ఎవరూ ఊహించని విధంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపో యాం. ప్రతిపక్షంలో కూర్చుంటామని ఊహిం చలేదు. డిసెంబర్ 7న కేసీఆర్‌కు ప్రమా దం జరగడం.. మూడు నెలల పాటు ఇబ్బందికి గురయ్యారు. ఓ పది మంది ఎమ్మెల్యేలు ప్రలోభాలతో దొంగల్లో కలిసిపో యారు. మన ఆడబిడ్డ కవితమ్మను ఐదున్నర నెలలు జైల్లో పెట్టారు. ఇలాంటి పరిస్థితుల్లో కొట్లాడినం, పోరాడినం కానీ ఎవరికీ లొంగలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో ఊహించిన దానికి భిన్నంగా ఫలితాలు వచ్చాయి. ఇవాళ కేసీఆర్‌ను తలచుకుంటున్నారు. కేసీఆర్ సీఎంగా ఉంటే



రైతుబంధు, బతుకమ్మ చీరలు వస్తుండే అని అనుకుంటున్నారు. కులమతాలకు అతీతంగా కేసీఆర్‌ను తలచుకుంటున్నారని కేటీఆర్ తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీ అంటే కేసీఆర్‌దో, కేటీఆర్‌దో కాదు.. ఇది తెలంగాణ ప్రజల గొంతుక అని కేటీఆర్ స్పష్టం చేశారు. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష.. కేసీఆర్ నాయకత్వం, గులాబీ జెండానే తెలంగాణకు రక్షణ.

ఈ పార్టీ మరో 75 ఏండ్ల పాటు ఒక డీఎంకే లాగా, శిరోమణి అకాలీదళ్ లాగా ఉంటది. తెలంగాణకు చేసిందేమీ లేదు బీజేపీ. ఐఐటీ, ఐఐఎం, మెడికల్, నర్సింగ్ కాలేజీ ఇవ్వలేదు. ఆఖరికి ఒక్క నవోదయ పాఠశాల కూడా ఇవ్వలేదు. తెలంగాణకు ఏం ఇచ్చారని అడిగితే ఎవరు చెప్పరు.. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కు మాటలు రావు. కానీ పిల్లలను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారు. ఇక రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గాలను మోసం చేశారని కేటీఆర్ ధ్వజమెత్తారు. 32 జిల్లాల్లో పార్టీ ఆఫీసులు ఉన్నాయి. ప్రతి జిల్లాలో బీఆర్‌ఎస్వీ సమావేశాలు జరగాలి.

# బంగ్లా మాజీ ప్రధాని షేక్ హాసీనాపై అరెస్ట్ వారెంట్

(మొదటి పేజి (తరువాయి)

హసీనా పాలనపై తీవ్ర నిరసన వ్యక్తం చేసిన విద్యార్థి సంఘాలు ఆమె భారత్‌లో ఉండటాన్ని వ్యతిరేకిస్తుండగా, భారత్‌లో ఆశ్రయం పొందుతున్న షేక్ హసీనాను తమకు అప్పగించాలని అధికార బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) భారత్‌ను ఇటీవల కోరింది.ఆమెను బంగ్లాకు అ?ప్పగించాలని ఆ పార్టీ సెక్రటరీ జనరల్ మీర్జా ఫఖ్రుల్ ఇస్లాం ఆలంగీర్ డిమాండ్ చేశారు

. రిజర్వేషన్ కోటాకు వ్యతిరేకంగా విద్యార్థి సంఘాల నేతృత్వంలోని నిరసనలను ఆమె అడ్డుకోవడానికి కుట్ర పన్నారని ఆరోపించారు. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్ కోటా విషయంలో చెలరేగిన అల్లర్లకు సంబంధించి ఆమెపై నమోదైన హత్య కేసుల్లో విచారణ ఎదుర్కొవల్సిందేనని బీఎన్‌పీ స్పష్టం చేసింది.

# తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి

గుంటూరు,అక్టోబర్17 వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి మంగళగిరి పోలీ స్‌స్టేషన్‌లో విచారణకు హాజర య్యారు. తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో విచారించాలని మంగళగిరి పోలీసులు నోటీసులు జారీ చేయడంతో ఆయన గురువారం విచారణకు హాజర య్యారు. సజ్జల వెంట న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, మాజీ మంత్రి మేరుగ నాగార్జున తదితరులు ఉన్నారు. సజ్జలతో పాటు విచారణాధికారి వద్దకు తనను కూడా అనుమతించాలని పొన్నవోలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వేలు చూపించి మరీ పోలీ సులను బెదిరించారు.

అయితే, విచారణ సమ యంలో న్యా యవాదులను పోలీ సులు అనుమ తించలేదు. దీనికి కోర్టు అనుమతి తప్పనిసరి అని, ప్రస్తుతం విచారణకు సజ్జలను మాత్రమే అను మతి స్తామని స్పష్టం చేశారు. దీంతో సజ్జల ఒక్కరే పోలీస్‌స్టేషన్ లోకి వెళ్లారు. మంగళగిరి డీఎస్పీ మురళీకృష్ణ, గ్రామీణ సీఐ శ్రీనివాసరావు విచారిస్తు న్నారు. సజ్జల రామకృష్ణారెడ్డికి న్యాయ స్థానం ఈనెల 24 వరకు మధ్యంతర ఉత్తర్వులు ఇస్తే 10న లుక్‌ఔట్ నోటీసులు ఎలా ఇస్తారని న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి ప్రశ్నించారు. దాడి జరిగిన రోజు సజ్జల మంగళగిరికి 500 కి.మీ దూరంలో ఉన్నట్టు కోర్టుకు ఆధా రాలు కూడా సమర్పిం చామ న్నారు. పోలీసులకు విచా రించే అధి కారం ఉన్నట్టు.. నిందితులకూ హక్కులు ఉన్నాయన్నారు. తెదేపా కార్యాలయంపై దాడి కేసును రకరకాలుగా తిప్పుతు న్నారని, దీనిపై న్యాయపోరాటం చేస్తా మని తెలిపారు. వైకాపా అధికారంలో ఉండగా 2021 అక్టోబర్ 19న ఆ పార్టీకి చెందిన మూకలు తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడికి పాల్పడ్డాయి. దీనిపై కేసు నమోదు కావడంతో ఇప్పటికే పలువురు వైకాపా నేతలను పోలీసులు విచారి ంచారు.

ఈ కేసులో సజ్జల ప్రమే యం ఉందని గుర్తించిన పోలీసులు ఆయన విదేశా లకు వెళ్ల కుండా ఇప్పటికే లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. పార్టీ కార్యా లయం పై దాడి కేసులో వైకాపా నేతలు లేళ్ల అప్పిరెడ్డి, దేవినేని అవినాశ్, తలశిల రఘురామ్‌లను ఇప్పటికే ఫలు దఫా లుగా పీఎస్‌కు పిలిపించి విచారిం చారు. కేసు కొలిక్కి వస్తున్న నేపథ్యంలో దాడి ఘటనలో ప్రమేయం ఉన్న ముఖ్య నాయకులను విచారించేందుకు సిద్ధం అవుతున్నారు.

# అప్పుల బాధతో కౌలురైతు ఆత్మహత్య



వర్ధన్నపేట, అక్టోబర్ 17,(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో కౌలురైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటు చసుకుంది. గురువారం స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం పోశాల రాజబాబు 45సం: అనే కౌలుగా తీసుకున్న 3 ఎకరాల భూమిలో అప్పుచేసి వ్యవసాయం ప్రారంభించారు. ఆ భూమిలో వేసిన పత్తి పంట దిగుబడి రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. దీంతో మనోవేదనకు గురైన కౌలు రైతు రాజబాబు ఊరి చివర చెట్టుకు ఊరి వేసుకొని ఆత్మహత్య పాల్పడ్డారని తెలుపుతున్నారు. ఇట్టి విషయమై మృతుని భార్య సువర్ణ ఇచ్చిన పిర్యాదుపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.


# మహెూన్నతుడు వాల్మీకి మహర్షి జయంతి



వరంగల్ బ్యూరో, అక్టోబర్ 17,(జర్నలిస్ట్ వార్త): హనుమకొండ జిల్లా మడికొండ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో గురువారం వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో కలిసి ఎంపీ డాక్టర్ కావ్య ముఖ్య అతిథిగాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య ధర్మాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, సమాజంలో మానవతా విలువలు పెంపొందించడానికి మహెూన్నతుడు వాల్మీకి మహర్షి కవి పరిచయం దోహదం పడుతుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ సంఘం నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బోయ కులస్తులు తదితరులు పాల్గొన్నారు

# వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయం

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి



వరంగల్ బ్యూరో, అక్టోబర్ 17,(జర్నలిస్ట్ వార్త): ఆదికవి వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శ నీయమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి వాల్మీకి జయంతి ఉత్సవాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు ఋషులవుతారని చరిత్రే చెప్తోందన్నారు. అందుకు నిదర్శనం వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామని తెలిపారు. మహనీయుల జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, వారి అడుగుజాడల్లో నడుచుకోవాలన్నారు. రెండు పక్షులలో ఒకటి మరణించిన సందర్భంలో శోకం నుండి మొట్ట మొదటి శ్లోకం మనకు అందించిన మహర్షి వాల్మీకి అని కొనియాడారు. రామాయణం రచించిన ఘనత ఆదికవి వాల్మీకి కె దక్కుతుందని గుర్తు చేశారు. తన చుట్టూ పుట్ట పెరిగినా, తన దీక్షను, తపస్సును విడువకుండా పూర్తి చేసిన మహానుభావుడని కొనియాడారు. జ్ఞానం ఎవరో ఒకరి సొత్తు కాదని, కృషి చేస్తే జ్ఞానం ఎవరికైనా సాధ్యమేనని, బోయ వర్గానికి చెందిన మహర్షి వాల్మీకి విషయంలో నిరూపితమైందని కలెక్టర్ వివరించారు. వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని, దైనందిన జీవితంలో స్పూర్తితో జీవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి సంక్షేమ అధికారి పుష్పలత, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, జయంతి, జిల్లా అధికారులు, వాల్మీకి సంఘం నాయకులు సాంబశివరావు, ఐలయ్య కలెక్టరేట్ పర్యవేక్షకులు రమేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులు ఎండలో ఉండాల్సిందే..!

- వర్షం వస్తే తడవాల్సిందే..
- ఆశ హెూటల్ పుణ్యమాని ప్రయాణికులకు కాస్త ఊరట
- సంవత్సరాల తరబడి మడికొండలో బస్టాండ్ లేదు
- బస్టాండ్ నిర్మాణం కోసం ఆర్టీసీ వారికి వినతులు సమర్పించిన స్థానికులు
- ఫలితం లేకపోవడంతో నిరుత్సాహం వ్యక్తం చేస్తున్న స్థానికులు
- ట్రై సిటీలో భాగమైన మడికొండలో బస్టాండ్ లేకపోవడం విడ్డూరం



మడికొండ, అక్టోబర్ 17,(జర్నలిస్ట్ వార్త): హనుమకొండ నుంచి హైదరాబాదు వెళ్లే ప్రధాన రహదారి ట్రై సిటీలో భాగమైన మడికొండలో బస్టాండ్ సౌకర్యం లేకపోవడం విడ్డూరం. గురువారం మడికొండ సెంటర్లో కొంతమంది ప్రయాణికులు ప్రక్కనే ఉన్న ఆశ హెూటల్ వద్ద సేద తీరుతున్నారు. ఆ హెూటల్ పుణ్యమాని ప్రయాణికులు సేదతీరుతున్నారు. సాధారణంగా హనుమకొండ నుండి హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులు మాత్రమే కాకుండా, మడికొండ నుండి ధర్మసాగర్ వెళ్లే ప్రయాణికులు సైతం మడికొండ సెంటర్ నుంచే ప్రయాణం చేయాలి. ప్రయాణికులు తెల్లవారితే చాలు ఇబ్బందులు పడుతూనే ఉన్నారన్న సంగతి అక్కడ దర్శనమిస్తుంది. అయినప్పటికీ ఎవరు పట్టించుకోవడంలేదని భావనతో మడికొండ ప్రాంతానికి చెందినవారు ఆర్టీసీ డిపార్ట్మెంట్ వారికి బస్టాండ్ సౌకర్యం కల్పించాలంటూ వినతి పత్రాలు సమర్పించినట్లు చెబుతున్నారు. అలా ఎన్నిసార్లు వినతి పత్రాలు సమర్పించినా వారి విజ్ఞప్తిపై ఆర్టీసీ వారికి పట్టింపు లేకపోయిందని నిరాశ చెందుతున్నారు. మడికొండ చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల వారు ఎవరైనా సరే.. ఎండలో ఉండాల్సిందే.. వర్షంలో తడవాల్సిందే అన్న చందంగా ప్రయాణికుల పరిస్థితి తయారయింది. ఆ చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల వారు ఏ వైపు ప్రయాణించాలన్న మడికొండ సెంటర్లో నుంచే ప్రయాణం చేయాల్సిన పరిస్థితి చోటు చేసుకుంది. అలాంటి ప్రాముఖ్యత కలిగిన ప్రాంతంలో కనీసం ప్రయాణికులకు సౌకర్యంగా ఉండే విధంగా బస్టాండ్ ఏర్పాటు చేయకపోవడం పట్ల ఆ ప్రాంతాలకు చెందినవారు తీవ్రమనస్థాపం వ్యక్తం చేస్తున్నారు. ఇక ప్రయాణికులంటే అందులో మహిళల పరిస్థితి మరీ దారుణంగా తయారైందని చెప్పవచ్చు. బస్సు కోసం ఎదురుచూసే క్రమంలో ప్రయాణికులలో మహిళల పరిస్థితి చెప్పుకునే పరిస్థితి లేకపోయింది. మలవిసర్జన చేయాలంటే ఇక భగవంతుడే రక్షించాలన్న పరిస్థితి ఆ ప్రాంతాలకు చెందిన మహిళలకు ఎదురైంది. ఉండడానికి బస్టాండ్ సౌకర్యం లేక, కాలకృత్యాలు తీర్చుకోవడానికి మరుగుదొడ్లు, మూత్ర శాలల సదుపాయం లేక ప్రయాణికుల్లో పురుషులు, మహిళలు సంవత్సరాల తరబడి ఆ బాధల్ని భరిస్తూ వస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటివరకు పట్టణ పరిధిలోని ప్రాంతానికే ఎలాంటి సౌకర్యం కల్పించ లేనప్పుడు, ఇక గ్రామీణ ప్రాంతాల విషయానికొస్తే ఆలోచిస్తేనే భయం వేస్తుందని అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా హనుమకొండ నుంచి హైదరాబాద్ వెళ్లే మార్గంలో ప్రయాణికుల సౌకర్యం కోసం బస్టాండ్ నిర్మాణాలతో పాటు మరుగుదొడ్లు, మూత్రశాల వంటి సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రయాణికులు అటు ప్రభుత్వాన్ని ఇటు ఆర్టీసీ డిపార్ట్మెంట్ వారిని వేడుకుంటున్నారు.

### మడికొండ ప్రాంతానికి చెందిన వారు

మడికొండలో బస్టాండ్ సౌకర్యం లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్న పరిస్థితి దాదాపు 26 సంవత్సరాలుగా చూస్తున్నానని స్థానికుడు చెబుతున్నాడు. ఇట్టి విషయమై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మడికొండ ప్రాంతంలోని ప్రయాణికుల అవసరాల రీత్యా బస్టాండ్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాడు. బస్టాండ్ సౌకర్యంతో పాటు కాలకృత్యాలు తీర్చుకోవడానికి వీలు కల్పించే విధంగా మర గు దొడ్ల, మూత్ర శాలల సౌక ర్యం కల్పిం చాలంటూ కోరుతున్నాడు. సంవత్సరాల తరబడి ఇలాంటి పరిస్థితి ఎదుర్కొం టున్న స్థానికుల, ప్రయా ణికుల విజ్ఞప్తి మేరకు కనీస సౌకర్యాలను కల్పించే విధంగా అటు ప్రభుత్వం, ఇటు ఆర్టీసీ డిపార్ట్మెంట్ వారు చొరవ తీసుకుని అవకాశం ఉంటుందా? వేచి చూడాల్సిందే..



# పార్టీలు మారిన వారికే మొదటి ప్రాదాన్యత ఇవ్వడం బాధాకరం

## - మాజీ జెడ్పీటిసి సదయ్య గౌడ్



జనగాం, అక్టోబర్ 17,(జర్నలిస్ట్ వార్త): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడ్డ కార్యకర్తలను గుర్తింపు లేదని మాజీ జెడ్పీటిసి సదయ్య గౌడ్ అన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయంగా బాగుపడాలని పార్టీలోకి వచ్చిన వారికే మొదటి ప్రాధాన్యత ఇవ్వడం కాదని అభిప్రాయపడ్డారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ జెడ్పీటిసి సదయ్య గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 ఏళ్ల నుండి కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన విశ్వాసులు ఉన్నారు. ఊహ తెలిసినప్పటి నుంచి కేవలం కాంగ్రెస్ పార్టీని మాత్రమే నమ్ముకున్నమని చెప్పారు. భార్యా, బిడ్డలను వదిలేసి పోలీస్ కేసులకు భయపడకుండ, పార్టీ ఏ ముఖ్యంగా భావించి, బతికిన సందర్భాలు ఉన్నాయని చెప్పారు. ఎన్ని రకాలుగా ఆశలు చూపించినా, పార్టీ మారకుండా పార్టీ కోసమే పని చేసిన తమవంటి కార్యకర్తలకు సొంత పార్టీలోనే ప్రస్తుతం గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర పార్టీల నుండి గెలిచి వచ్చిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ మొదటి ప్రాధాన్యత ఇవ్వడం బాధాకరమని అన్నారు. సొంత పార్టీ కార్యకర్తలను కాపాడుకోవాలని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, స్టేషన్ ఘన్పూర్ ఇన్చార్జ్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే సింగపురం ఇందిరకు సమావేశం ద్వారా విన్నవించారు. కార్యకర్తల మనోభావాలు దెబ్బ తీసేలా బిఆర్ఎస్ నుండి వచ్చిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి వ్యవహరిస్తే వారంతా ఆమరణ నిరాహార దీక్షకైనా వెనకాడబోమని అన్నారు

. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ తాటికాయ శరత్ బాబు, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ రడపాక రాజ్ కుమార్, సీనియర్ నాయకులు బానోతు లచ్చిరాం, బానోతు బిక్షపతి, ఓరుగంటి రాజు, మాజీ ఉపసర్పంచ్ నాంచార్ల యాదగిరి, తిరుపతి, రమేష్, తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అధికారులు అక్రమ ఇసుక తరలింపు అడ్డుకునే ప్రయత్నంలో పడ్డారు సరే..!

## - రాకపోకల మధ్య రైతులకు అంతరాయం ఏర్పడుతుంది ఎలా..?

వర్ధన్నపేట, అక్టోబర్ 17,(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండల పరిధిలోని ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ప్రాంతాలలో పోలీస్ రెవెన్యూ అధికారులు పనిగట్టుకుని పర్యటించారు. గురువారం తవ్వకాలు చేసే ప్రాంతాలను గుర్తించి, ట్రాక్టర్లు వెళ్లే దారులలో జెసిబి సహాయంతో గుంతలు తవ్వారు. ఇల్లంద గ్రామ శివారులోని రాజేశ్వర స్వామి దేవాలయం ఎదురుగా ట్రాక్టర్లు వెళ్లే మార్గంలో గుంత చేయడం రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదు. వర్ధన్నపేట రంగలీల మైదానం వెనుక భాగంలో గుంత తవ్వడం కారణంగా అటువైపుగా వెళ్లే అక్క కుంట రైతులు, జగ్గయ్యపేట ప్రాంతంలో వ్యవసాయం చేస్తున్న రైతులు వెళ్లడానికి రాకపోకల మధ్య అవస్థలు పడుతున్న పరిస్థితి చోటుచేసుకుంది. కొత్తపల్లి, ల్యాబర్తి, చంద్రుతండా గ్రామాల్లోని పరిసర ప్రాంతాల్లో ఎక్కడ ఇసుక తవ్వకాలు నిర్వహిస్తున్నారో.. ఆయా ప్రాంతాలను గుర్తించి, దారులలో గుంతలు తీశారు. ఆ ప్రాంతాలలో వ్యవసాయం చేస్తున్న రైతులు ఆశ్చర్యపోతున్నారు. ఇసుక తవ్వకాల కారణంగా రాకపోకల మధ్య అంతరాయం కల్పించేలా, అధికారులు దారులలో గుంతలు చేయడమేంటని రైతన్నలు నిబ్బరపోతున్నారు. గత 40, 50 సంవత్సరాలుగా ఎడతెరిపి లేకుండా కొనసాగుతున్న ఇసుక తవ్వకాల వ్యవహారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అందరికీ తెలిసిన విషయమే. ఇంత కాలంగా విధులు నిర్వర్తించిన అధికారులకు తెలియదా..? అధికారులు చేస్తున్న ప్రయత్నం వల్ల అక్రమార్కులకు అడ్డగా మారితే పర్వాలేదు కానీ, రైతులకు ఆటంకం ఏర్పడే పరిస్థితి ఉన్నప్పుడు ఆలోచించాల్సిన అవసరం లేదా అన్న సందర్భం చర్చగా మారుతుంది. ఒకవేళ అధికారులు ఇసుక రవాణా అడ్డుకోవాలని అనుకుంటే ఏ విధంగానైనా వారిని అదుపులోకి తీసుకునే అవకాశం ఉంటుంది కదా..? గుంతలు తవ్వడం వల్ల ప్రయోజనం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. జెసిబి మిషనరీ సహాయంతో తవ్వకాల నిర్వహణ ప్రాంతాలలో గుంతలు తవ్వి అధికారులు తిరిగి వెళ్ళిపోయారు. తెల్లవారితే చాలు ఇసుక తవ్వకాలు చేసేవారు సైతం జెసిబి మిషనరీ



సహాయంతోనే తవ్వకాలు చేస్తుంటారు. అలాంటప్పుడు వారు ఉపయోగించే మిషనరీ సహాయంతో తీసిన గుంతలను పూడ్చి, యధావిధిగా తవ్వకాల నిర్వహణ చేసుకునే అవకాశం లేకపోతుందా..? అంటూ స్థానికులు ఆశ్చర్య పోతున్నారు. ఇసుకాసురులపై చర్యలు తీసుకునే గ్రామంలో అధికారుల ప్రయత్నాలకు ఇంకా ఎంతమంది ఇబ్బంది పడాల్సిన అవకాశం ఉంటుందో? వేచి చూడాల్సిందే మరి..

జర్నలిస్ట్ వార్త

శుక్రవారం 18-10-2024

# ఇందిరమ్మ గ్రామ కమిటీలు గ్రామ సభల ద్వార ఏర్పాటు చేయాలి

**- వినతి పత్రాలు సమర్పించిన బిఆర్ఎస్ నాయకులు**



పర్వతగిరి, అక్టోబర్ 17,(జర్నలిస్ట్ వార్త): ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక గ్రామ సభల్లో నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరుతూ గురువారం బిఆర్ఎస్ నాయకులు స్థానిక ఎంపీడీఓ శంకర్ నాయక్, ఎమ్మార్వో వెంకటస్వామికి వినతి పత్రం సమర్పించారు. గతంలో ఇందిరమ్మ ఇల్లు కేటాయించి, అనేక అక్రమాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్పడ్డారని, ఇప్పుడూ కాంగ్రెస్ నాయకులను కమిటీలో చేర్చి, పాత పరిస్థితి తీసుకురావొద్దని అన్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల స్కీంలో అనేక అక్రమాలు చోటు చేసుకోగా.. కొత్తగా మరోసారి కుచ్చుటోపీ పెట్టి, దోపిడీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. రాజకీయ జోక్యం ద్వారా అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. గ్రామ సభలు ఏర్పాటు చేసి, నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని, లేదంటే బీఆర్ఎస్ తరఫున పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీల్లో కేవలం కాంగ్రెస్ పార్టీకి చెందిన వారిని మాత్రమే ప్రతిపాదిస్తున్నారని, నిబంధనలను పట్టించుకోవడం లేదని, ప్రస్తుతం వేసిన కమిటీలను రద్దు చేసి, కొత్త కమిటీలు వేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపీపీ కమలా పంతులు, రైతు బంధు మండల కొర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్. మాజీ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు, మాజీ ఎంపీటీసీలు మాడుగుల రాజు, మోహన్ రావు, మల్లయ్య, గంధం బాలరాజు, ఎస్కే షబ్బీర్ అలీ, మాజీ సర్పంచ్లు ఆమడగాని రాజు, వర్కాల రమేష్, కొంకపాక రాజు, బోట్ల కిష్టయ్య, దండు అశోక్, పట్టణ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకన్న, గడ్డి యాకయ్య, దర్నోజు దేవేందర్, రంగు కుమార్, సముద్రాల రాజయ్య, మండల మహిళా నాయకురాలు బరిగల విజయ, పీటల రాజు, చిరుత విజయ్, దొమ్మటి రాజు, సోషల్ మీడియా మండల కన్వీనర్ బోట్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మార్నేని దంపతులు



ఐనవోలు, అక్టోబర్ 17,(జర్నలిస్ట్ వార్త): ఐనవోలు మండలం పెరుమాండ్లగూడెం గ్రామానికి చెందిన నందనం ఎఫ్.ఎస్.సి.ఎస్ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్ రావు కోడలు శ్వేత ఆనారోగ్యంతో మృతి చెందారు. గురువారం సమాచారం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ మధుమతి దంపతులు సంఘటన స్థలానికి చేరుకుని, మృతురాలు పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. వారి వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలి

**- మండల కళా ఉత్సవ పోటీల కన్వీనర్ మనుపాటి పాపమ్మ**









చెన్నారావుపేట, అక్టోబర్ 17,(జర్నలిస్ట్ వార్త): చెన్నారావుపేట మండలం ఝల్లి హైస్కూల్లో గురువారం మండల స్థాయి కళా ఉత్సవ పోటీలను నిర్వహించారు. పోటీల కన్వీనర్ మనుపాటి పాపమ్మ ఆధ్వర్యంలో ప్రారంభించిన పోటీలలో మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. కళా ఉత్సవ పోటీలలో వోకల్ మ్యూజిక్, డాన్స్, విజువల్ ఆర్ట్స్, ఇన్స్ట్రుమెంతల్ మ్యూజిక్, ట్రేడిషనల్ స్టోరీ టెల్లింగ్ తదితర విభాగంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పోటీలకు కన్వీనర్ పాపమ్మ మాట్లాడుతూ ఈ పోటీల్లో విద్యార్థులను తప్పకుండా పాల్గొనే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ పోటీల వలన విద్యార్థులలో సృజనాత్మక శక్తితో పాటు విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులలో బిడియం కూడా పోతుందని చెప్పారు. అందువల్ల విద్యార్థులు చదువుతో పాటు ఇలాంటి కళా ఉత్సవ పోటీలలో తప్పకుండా పాల్గొనే విధంగా కృషి చేయాలని కోరారు. విద్యార్థులు అన్ని రంగాలలో సాంస్కృతిక, క్రీడా, యోగ, వైజ్ఞానిక రంగాలలో ముందుండాలని పాపమ్మ తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు నేడు వరంగల్ లోని బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్లో జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఝల్లి హైస్కూల్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పుల్లూరి జగన్మోహన్, పాపయ్యపేట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బోయినపెల్లి ప్రభాకర్ రావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తేజవత్ జయ, పోలేపల్లి రవి, అనుపమ, ఎర్ర రవీందర్, శశిధర్, సంతోష్ కుమార్, భిక్షపతి, తేజస్విని, పల్లవి, స్వప్న, రోజా, మాధవి, సరిత, శైలజ, శ్రీనివాస్, ఎం.ఆర్.సి సిబ్బంది స్వప్న, అశోక్, సీఆర్పీలు సంపత్, స్వామి, బాలు, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి అండగా ఉంటా..!

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



రాయపర్తి, అక్టోబర్ 17,(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహా నాయక్ గత కొద్ది రోజులుగా డెంగ్యూ జ్వరంతో హనుమకొండ రోహిణి హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. గురువారం సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆసుపత్రికి వెళ్లి మండల పార్టీ అధ్యక్షున్ని పరామర్శించారు.

ఏది ఏమైనా పార్టీ నాయకులను కార్యకర్తలను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఏ పరిస్థితిలోనైన సరే ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా బాధితునికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. వారి వెంట బిఆర్ఎస్ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, పోగులకొండ వేణు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన ఉప్పరపల్లి విద్యార్థిని ద్రాక్షాయని

**- విద్యార్థిని అభినందించిన ప్రధానోపాధ్యాయులు**



చెన్నారావుపేట, అక్టోబర్ 17,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా రెడ్డిపాలెం ఇన్ ఫ్రాంట్ జీసస్ పాఠశాలలో జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ బాల బాలికలకు గురువారం సాఫ్ట్ బాల్ పోటీల నిర్వహిం చారు. జరిగిన పోటీల్లో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ, తరగతి విద్యార్థి చిలపాక ద్రాక్షయని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 19, 20వ, తేదీలలో వరంగల్ జిల్లా రెడ్డి పాలెం ఇన్ ఫ్రాంట్ జీసస్ పాఠశాలలోనే జరుగుతాయని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న తెలిపారు. రాష్ట్ర సాయి పోటీలలో మరోసారి అత్యుత్తమ ప్రతిభను కనబరిచి, ఉప్పరపల్లి విద్యార్థులు క్రీడారంగంలో ముందంజలో ఉండడానికి కృషి చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్నని, విద్యార్థి ద్రాక్షాయనిని ప్రధానోపాధ్యాయురాలు జయ, ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, మొగిలి, జి సుందర్, కె.మాధవి, వర్ధెల్లి సతీష్ కుమార్, రమాదేవి, రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహెద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర తదితరులు అభినందించారు.

## నిజాయితీని నిరూపించుకున్న ఆటో డ్రైవర్ రాకేష్

**- మరచిపోయిన బ్యాగు తిరిగి ప్యాసింజర్ కు ఇచ్చిన వైనం**

**- ఆటో డ్రైవర్ నిజాయితీకి అభినందించిన స్థానికులు**



చెన్నారావుపేట, అక్టోబర్ 17,(జర్నలిస్ట్ వార్త): పాపయ్య పేట గ్రామానికి చెందిన అన్నేబోయిన రాకేష్ ఆటో నడుపుతూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. గురువారం ప్యాసింజర్ మరాఠీ కట్టమ్మ రాకేష్ ఆటోలో ప్రయాణించి, తన హ్యాండ్ బ్యాగ్ ఆటోలోనే మరచిపోయి వెళ్లిపోయారు. కొంత దూరం ప్రయాణించిన రాకేష్ ప్యాసింజర్ మర్చిపోయిన హ్యాండ్ బ్యాగును గమనించారు. తీరా హ్యాండ్ బ్యాగ్ ఓపెన్ చేసి చూసేసరికి అందులో 6 వేల రూపాయల నగదు, విలువైన కొన్ని డాక్యుమెంట్లు ఉన్నాయని గుర్తించారు. వెంటనే ఆ బ్యాగును రాకేష్ జాగ్రత్తగా తీసుకుని, ప్రయాణికురాలు ఇంటికి వెళ్లి ప్యాసింజర్ కట్టమ్మ కుటుంబ సభ్యులకు రాకేష్ హ్యాండ్ అప్పజెప్పారు. రాకేష్ నిజాయితీని గమనించిన తన తోటి ఆటో డ్రైవర్లు, స్థానికులు ఆటో డ్రైవర్ రాకేష్ ని అభినందించారు.

## బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ



రాయపర్తి, అక్టోబర్ 17,(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన ఈదునూరి బన్నీ, ఎర్ర చింటు అనే వ్యక్తులు ఇటీవలి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గురువారం సమాచారం తెలుసుకున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించి, బాధితులకు నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ పరామర్శలో ఎన్ హెచ్ పి హెచ్ సి వలాల సుధాకర్, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ కార్యకర్తలతో పాటు కిష్టాపురం గ్రామానికి చెందిన దేవేందర్, యాదయ్య, విష్ణుమూర్తి, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.